జగనన్న సురక్షతో ఎంతో మేలు

- వేగంగా ధ్రువపత్రాల పంపిణీ
- ప్రజలకు ఎంతో మేలు
- అర్హులు సద్వినియోగం చేసుకోవాలని ప్రజాప్రతినిధుల పిలుపు



నాగుల్లంకలో ప్రజలకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు



మలికిపురంలో లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు



మోడేకుర్రులో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్న డేవిడ్‌రాజు

పి.గన్నవరం: సంక్షేమ పథకాల కోసం అవసరమైన ధ్రువీకరణ పత్రాలన్నీ జగనన్న సురక్ష ద్వారా ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని, దీనివల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. నాగుల్లంక, మొండెపులంక గ్రామ సచివాలయాల్లో శుక్రవారం తహసీల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్, ఎంపీడీఓ ఎం.భారతి అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష సభల్లో చిట్టిబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని, మాట్లాడారు. రెండు గ్రామాల్లో మొత్తం 2013 ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. 58 మందికి ఆధార్ సేవలు అందించారు. మండల ప్రత్యేకాధికారి తిక్కా వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు యల్లమెల్లి కృష్ణవేణి, గుడాల రామారావు, ఎంపీటీసీలు పాలూరి వీరభద్రం, కారుపల్లి సునీత, సొసైటీ చైర్మన్ భీమాల వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు మంగం చిట్టిబాబు, బొక్కా ఏడుకొండలు, కొల్లాటి వెంకట్రావు, కేతా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అంబాజీపేట: ప్రతి కుటుంబానికి మేలు చేయాలనే సదుద్దేశంతోనే సీఎం జగన్ 'జగనన్న సురక్ష' అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. పుల్లేటికుర్రు 1, 2 సచివాలయాల వద్ద ఎంపీడీవో కె.సత్యనారాయణ, తహసీల్దార్ టి.మంగతాయారుల పర్యవేక్షణలో సర్పంచ్ జల్లి బాలరాజు అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, జేసీఎస్ మండల కన్వీనర్ దొమ్మేటి సత్యమోహన్, ఎంపీటీసీలు వడలి కృష్ణమూర్తి, కుసుమ వెంకటేష్, పబ్బినీడి రాంబాబు, సొసైటీ అధ్యక్షుడు నందుల ఆదినారాయణ, మండల ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు ముత్తాబత్తుల ప్రశాంత్, వైస్ ఎంపీపీ నేతల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేట: సీఎం జగన్ నాయకత్వంలో చేపట్టిన 'జగనన్న సురక్ష'తో నూరు శాతం అర్హులకు సంక్షేమ పథకాలు అందనున్నాయని అముడా చైర్మన్ గొల్లపల్లి డేవిడ్‌రాజు అన్నారు. మండలంలోని మోడేకుర్రులో శుక్రవారం జగనన్న సురక్ష శిబిరం నిర్వహించారు. సర్పంచ్ కుడుపూడి రామలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అముడా చైర్మన్ డేవిడ్‌రాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులంతా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 911 మందికి 11 రకాల ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో అవిడి సర్పంచ్ రెడ్డి చంటి, గ్రామ పార్టీ అధ్యక్షుడు మామిడిశెట్టి ఏడుకొండలు, డీటీ ఎస్.శ్రీనివాస్, సెక్రటరీ శాంతి తదితరులు పాల్గొన్నారు. అలాగే బిళ్లకుర్రులో సర్పంచ్ నెల్లి లక్ష్మీపతిరావు అధ్యక్షతన జరిగిన సభలో జెడ్పీటీసీ రమాదేవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సుమారు వెయ్యి మందికి వివిధ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముత్యాల వీరభద్రరావు, ఎంపీటీసీ బొక్కా నాగరాణి, వానపల్లి దేవస్థానం చైర్మన్ కామిశెట్టి అమ్మన్న, గంటి సర్పంచ్ సాగి బంగార్రాజు, గ్రామ కార్యదర్శి మంగిపూడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మలికిపురం: ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవుతాయని రాజోలు ఎమ్మెల్యే రాపాక వర ప్రసాదరావు పేర్కొన్నారు. శుక్రవారం మలికిపురం పంచాయతీ వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే రాపాక వర ప్రసాదరావు పాల్గొని దరకాస్తు దారులకు వివిధ ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో మొత్తం 1273 ధ్రువపత్రాలను దరఖాస్తుదారులకు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ గెడ్డం రాజ్యలక్ష్మి, ఉప సర్పంచ్ గుబ్బల బాబ్జి, తహసీల్దార్ జీవీ నరసింహారావు, ఎంపీడీఓ ముత్యం వీరాస్వామినాయుడు, నాయకులు కేఎస్ఎన్ రాజు, గెడ్డం తులసీ భాస్కరరావు, ఎంపీటీసీ కొప్పిశెట్టి సీతామహాలక్ష్మి, కోళ్ళ వేణు ప్రసాద్, యేడిద లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆలమూరు: జగనన్న సురక్షతో ప్రజలకు మేలు జరుగుతుందని ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జెడ్పీటీసీ తోరాటి సీతామహాలక్ష్మి, సురక్ష మండల ఇన్‌చార్జిలు తమ్మన శ్రీనివాస్ నామాల శ్రీనివాసు అన్నారు. మండలంలోని చొప్పెల్ల–1, చింతలూరు గ్రామ సచివాలయ పరిధిలో శుక్రవారం సర్పంచ్‌లు దంగేటి చంద్రకళ, మార్గాని కరుణ అధ్యక్షతన జగనన్న సురక్ష శిబిరాల ఏర్పాటు జరిగింది. తహసీల్దార్ ఐపీ శెట్టి, ఎంపీడీఓ కె.జాన్ లింకన్ నేతృత్వంలో రెండు అధికార బృందాలు అర్హులైన లబ్ధిదారులకు 11 రకాల ధ్రువపత్రాలను మంజూరు చేశారు. రెండు గ్రామాలకు సంబంధించి 1543 మంది లబ్ధిదారులు మంజూరుకు దరఖాస్తు చేసుకోగా అందులో తక్షణమే 1487 మంది సమస్యలను పరిష్కరించి అక్కడికక్కడే ధ్రువపత్రాలను మంజూరు చేశారు. అలాగే మిగిలిన 377 అర్జీలకు సంబంధించిన పత్రాలను గ్రామ సచివాలయ వలంటీర్ల ద్వారా తమ గృహాలకు అందజేస్తారన్నారు.

సఖినేటిపల్లి: మండలంలోని అప్పనరామునిలంకలో శుక్రవారం అధికారులు జగనన్న సురక్ష క్యాంపును ఏర్పాటు చేశారు. ఎంపీపీ వీరా మల్లిబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎంపీడీవో జి.భీమారావు, డీటీ సీహెచ్ భాస్కర్ సిద్ధం చేసిన ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలను ఎంపీపీ లబ్ధిదారులకు అందజేశారు. సర్పంచ్ ఇందుకూరి సుబ్బరాజు, పీఏసీఎస్ అధ్యక్షుడు దివ్వి చిట్టిబాబు, పార్టీ మండల అధ్యక్షుడు కుసుమ చంద్రశేఖర్, గ్రామ శాఖ అధ్యక్షుడు బర్రే రాము, ఏవో పీవీ నరసింహరావు, టైపిస్ట్ శ్రీకాంత్, స్థానికులు పాల్గొన్నారు.

రావులపాలెం: జగనన్న సురక్షను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచులు తాడేపల్లి నాగమణి, సబ్బితి మోహనరావు, రావులపాలెం ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డిలు అన్నారు. రావులపాలెం సచివాలయం–5 పరిధిలోని గోపాలపురం సచివాయలం–1 పరిధిలోను జగనన్న సురక్ష క్యాంపుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా రావులపాలెం సర్పంచ్ తాడేపల్లి నాగమణి, ఉపసర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, జెడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు, గోపాలపురం సర్పంచ్ సబ్బితి మోహనరావు తదితరులు హాజరయ్యారు. క్యాంపుల్లో 11 రకాల వివిధ సర్టిఫికెట్లను లబ్ధిదారులకు అందజేశారు. మాజీ జెడ్పీటీసీ సాకా ప్రసన్నకుమార్, మాజీ ఎంపీటీసీ కర్రి వీర్రెడ్డి, ఎండీపీఓ రాజేంద్రప్రసాద్, తహసీల్దార్ బి.మృత్యుంజయరావు, ఏఓ మీనా, కార్యదర్శులు ఎల్.దుర్గాప్రసాద్, మహ్మద్ అన్వర్, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మామిడికుదురు: సమస్యల పరిష్కారం కోసం ప్రవేశ పెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి థామస్ సూచించారు. ఈదరాడ, గెద్దాడ గ్రామాల్లో శుక్రవారం జరిగిన జగనన్న సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో జరిగిన సమావేశాల్లో డీఎల్‌డీఓ మాట్లాడారు. ప్రజలకు అవసరమైన సేవలను ప్రభుత్వం ఉచితంగా సచివాలయాల ద్వారా అందిస్తుందన్నారు. ఈదరాడ గ్రామంలో 942, గెద్దాడ గ్రామంలో 244 సర్టిఫికెట్లను అందించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ కె.వెంకటేశ్వరరావు, డిప్యూటీ తహసీల్దార్ కె.శరణ్య, సర్పంచ్‌లు చుట్టుగుళ్ల లక్ష్మి, గుబ్బల గీతాభవాని, ఎంపీటీసీ జవ్వాది పద్మావతి, పంచాయతీ కార్యదర్శులు పీవీఆర్‌కే రాజు, పీవీఎస్‌వీ ప్రసాద్, వైఎస్సార్ సీపీ నేతలు పాల్గొన్నారు.

'కళా' సేవలు ప్రశంసనీయం

రావులపాలెం: మాజీ మంత్రి కళా వెంకట్రావు కోనసీమ ప్రాంతానికి చేసిన సేవలు ప్రశంసనీయమని పలువురు వక్తలు కొనియాడారు. శుక్రవారం కళా వెంకట్రావు జయంతి సందర్భంగా ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, జెడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు తదితరులు స్థానిక హైవే సెంటర్‌లో ఉన్న కళా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు వెలగల సత్యనారాయణరెడ్డి, సఖినేటి వాకులరాజు పాల్గొన్నారు.



కళా వెంకట్రావు విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఉప సర్పంచ్ మునిరెడ్డి, ఇతర నాయకులు

రక్త పింజర హతం

మామిడికుదురు: మాకనపాలెంలో ప్రధాన వంతెన వద్ద శుక్రవారం రక్త పింజర హల్‌చల్ చేసింది. జన సంచారం ఎక్కువగా ఉండే ఈ ప్రాంతంలో రక్త పింజరను గుర్తించిన స్థానికులు దాన్ని కొట్టి చంపారు. ఇటీవల కాలంలో రక్త పింజర్ల సంచారం ఎక్కువగా ఉంది. కొండ ప్రాంతాల నుంచి గ్రావెల్ ద్వారా వస్తున్నాయి. వీటి సంచారం ఎక్కువవడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సంక్షిప్తంగా..

కల్యాణ మండపానికి రూ.25 వేల విరాళం

ఆలమూరు: శ్రీకృష్ణదేవరాయ కాపు అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో ఆలమూరులో నిర్మిస్తున్న కాపు కళ్యాణ మండపానికి రూ.25 వేల విరాళం అందింది. గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు అద్దరి శ్రీనివాసరావు ఈ మేరకు అధ్యక్షుడు చల్లా ప్రభాకరరావుకు శుక్రవారం ఆ విరాళాన్ని అందజేశారు. కాపు కల్యాణ మండపం అభివృద్ధి కోసం విరివిగా విరాళాలు అందజేస్తున్న దాతలను ప్రభాకర్‌రావు అభినందించారు. మాజీ జెడ్పీటీసీ రామానుజుల శేషగిరిరావు, గ్రామ కాపు సంఘం అధ్యక్షుడు చల్లా నానాజీ, ఉపసర్పంచ్ చల్లా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కమ్యూనిటీ భవనానికి స్థలం ఇప్పించండి

అంబాజీపేట: ఎస్సీ కమ్యూనిటీ భవనాన్ని నిర్మించుకునేందుకు స్థలాన్ని ఇప్పించాలంటూ ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబుకు పుల్లేటికుర్రు ఎస్సీ యూనియన్ నాయకులు, ప్రజలు కోరారు. పుల్లేటికుర్రులో ఎమ్మెల్యే చిట్టిబాబుకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. గ్రామంలో ఏ శుభకార్యం, సమావేశాలు నిర్వహించుకునేందుకు కమ్యూనిటీ భవనం లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. వీవర్స్ కాలనీలో ఎస్సీ హాస్టల్‌కు కేటాయించిన స్థలం ఆక్రమణకు గురైందని దానిని ఖాళీ చేయించి ఇప్పించాలని ఎమ్మెల్యేను కోరారు. అలాగే తహసీల్దార్ టి.మంగతాయారుకు వినతి పత్రం అందజేశారు.

ప్రభుత్వాస్పత్రులను సద్వినియోగం చేసుకోవాలి

పి.గన్నవరం: మంచి వైద్య సేవలు అందిస్తున్న ప్రభుత్వాస్పత్రులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ అంబటి భూలక్ష్మి అన్నారు. శుక్రవారం నాగుల్లంకలో వైద్యాధికారి వై.శ్రీవల్లి అధ్యక్షతన జరిగిన పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. తహసీల్దార్ జి.రవీంద్రనాథ్ ఠాగూర్, సర్పంచ్‌లు ప్రత్తిపాటి ఉమా మహేశ్వరి, యల్లమిల్లి కృష్ణవేణి, సూపర్‌వైజర్ రంగనాథ్, ఎ.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరడంపై హర్షం

రాజోలు: మాదిగ ఉద్యమకారులపై టీడీపీ ప్రభుత్వం పెట్టిన కేసులను ఎత్తివేయాలని సీఎంని బాపట్ల ఎంపీ నందిగం సురేష్ ఆధ్వర్యంలో మాదిగ ప్రజాప్రతినిధులు కలవడం శుభపరిణామమని ఎమ్మార్పీఎస్‌ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు తెన్నేటి కిషోర్ హర్షం వ్యక్తం చేశారు. ఎంపీ నందిగం సురేష్, మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కనకరావు, రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున సీఎం జగన్‌ని కలిశారన్నారు. అక్రమ కేసుల నుంచి మాదిగ ఉద్యమకారులకు విముక్తి కలిగించాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు ఈతకోట రాజు, జిల్లా యువసేన అధ్యక్షుడు నేదునూరి ప్రసాద్, ఉప్పలపాటి రాజేష్, ముస్కూడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులకూ పంట రుణాలు

పి.గన్నవరం: సెంటు భూమి లేని కౌలు రైతులకు కూడా పైలట్ ప్రాజెక్ట్ కింద పంట రుణాలు ఇస్తున్నట్టు వ్యవసాయ శాఖ ఏడీఏ ఎస్‌జేవీ రామ్మోహన్‌రావు వెల్లడించారు. దీనిపై పోతవరం గ్రామంలో కౌలు రైతులకు శుక్రవారం సర్పంచ్ వడలి కొండయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఏడీఏ మాట్లాడారు. కౌలు రైతులు అదే గ్రామంలో ఐదేళ్ల నుంచి నివసిస్తూ ఉండాలని, ఇతర బ్యాంకుల్లో రుణాలు ఉండకూడదని, సిబిల్ స్కోర్ ఆధారంగా రుణాలు మంజూరు చేస్తారని ఆయన వివరించారు. ఈ నిబంధనలకు అనుగుణంగా పోతవరంలో 102 మంది కౌలు రైతులకు పంట రుణాలు ఇచ్చేందుకు గుర్తించినట్టు ఏడీఏ తెలిపారు. సమావేశంలో డీసీసీ బ్యాంకు మేనేజర్ వెంకట కిషోర్, ఎంపీటీసీ పులపర్తి రాజారావు, పంచాయతీ కార్యదర్శి జి.లక్ష్మీనారాయణ, వీఆర్వో కె.తులసీరావు, అగ్రికల్చర్ అసిస్టెంట్ గిడుగు వెంకటేశ్వరరావు, అగ్రి అడ్వయిజరీ బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

ఎండోమెంట్ భూముల్లో ఆక్రమణల తొలగింపు

అయినవిల్లి: ప్రభుత్వ ఆదేశానుసారం ఎండోమెంట్‌కు చెందిన భూముల్లో గత మూడు రోజులుగా ఆక్రమణలు తొలగింపులో దేవదాయశాఖ అధికారులు ముమ్మర చర్యలు చేపట్టారు. మండలంలోని ముక్తేశ్వరం–తొత్తరమూడి గ్రామాలకు అనుకుని ఉన్న వారణాసి సత్రం, శ్రీకాకోళపు కృష్ణమూర్తి, పళ్ల ఛారిటీస్‌కు చెందిన భూములు ఆక్రమణల్లో ఉన్నాయి. వీటిలోని ఆక్రమణల తొలగింపునకు దేవదాయ అధికారులు చర్యలు చేపట్టారు. పొక్లెయినర్ల సాయంతో అందులోని అక్రమ కట్టడాలను తొలగించేందుకే ఇది వరకే నోటీసులు జారీ చేశామని అధికారులు తెలిపారు. అయినా కొంత మంది ఖాళీ చేయకపోవడంతో ఆక్రమణలో ఉన్న కట్టడాలను తొలగిస్తున్నారు.

రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

రాజోలు: రాజోలు రోటరీ క్లబ్ 2023–24 ఏడాదికి నూతన కార్యవర్గం శుక్రవారం ఎన్నికైంది. రోటరీక్లబ్ అధ్యక్షుడిగా ఏడిద కవీంద్ర, కార్యదర్శిగా చిట్నీడి లక్ష్మణరావు ఎన్నికయ్యారు. అధ్యక్షుడిగా ఎన్నికైన కవీంద్ర రెండు పర్యాయాలు కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. ఈ నెల 16న రోటరీ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరుగుతుందని వివరించారు. రోటరీ గవర్నర్ దత్త సుబ్బారావు పిలుపు మేరకు రోటరీ క్లబ్ ఆవరణలో గ్రీన్ ప్లాంటేషన్‌లో భాగంగా కొబ్బరి మొక్కలు నాటారు. అసిస్టెంట్ గవర్నర్ నల్లి శివకుమార్, పూర్వ జిల్లా గవర్నర్ డాక్టర్ బసవా వరహాలు, దార్ల పెదబాబు, మొహిద్దీన్ కిష్వర్, కసుకుర్తి రామకృష్ణ, అడబాల నాని, నామన షణ్ముఖ్, లక్కింశెట్టి చిన్మయుడు, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

మామిడికుదురు: పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు సూచించారు. లూటుకుర్రు జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో దాత బోనం సత్తిరాజు అందించిన మొక్కలను శుక్రవారం ఎమ్మెల్యే నాటారు. ఆయన మాట్లాడుతూ విచక్షణ రహితంగా మొక్కలను నరికేయడం వల్ల పర్యావరణం దెబ్బతింటుందన్నారు. దీన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కశిరెడ్డి అంజిబాబు, సర్పంచ్ అడబాల తాతకాపు, ఎంపీటీసీ నామన వెంకటేశ్వరరావు, పీఏసీఎస్ చైర్మన్ కటకంశెట్టి ఆదిత్య, జేసీఎస్ కన్వీనర్ జక్కంపూడి వాసు, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కొమ్ముల రాము, ఎంఈఓలు ఎస్‌వీవీఎస్ లక్ష్మీనారాయణ, మోకా వెంకన్నబాబు, హెచ్‌ఎం జి.నాగప్రసాద్, పీఎంసీ చైర్మన్ పెదపూడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చోరీలకు పాల్పడుతున్న మైనర్ అరెస్ట్

మామిడికుదురు: చెడు వ్యసనాలకు, లగ్జరీకి బానిసైన మైనర్ బాలుడిని శుక్రవారం అరెస్టు చేసి రాజమహేంద్రవరం జువైనల్ కోర్టుకు రిమాండ్‌కు పంపామని నగరం ఎస్సై షేక్ జానీబాషా తెలిపారు. నగరం పోలీస్ స్టేషన్ ఎదురుగా వాహనాలు తనిఖీ చేస్తుండగా మైనర్ బాలుడ్ని అదుపులోకి తీసుకుని విచారించగా చోరీల విషయం బయటపడిందన్నారు. రాత్రి సమయాల్లో బైక్‌లు, షాపులలో దొంగతనాలు చేస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. బాలుడి వద్ద నుంచి దొంగిలించిన పలు వస్తువులు, నగదును రికవరీ చేశామని ఎస్సై తెలిపారు.

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

మామిడికుదురు: మంద కృష్ణమాదిగ నేతృత్వంలో ఆవిర్భవించిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మానవీయ ఉద్యమంగా మారిందని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధికార ప్రతినిధి నూటికుర్తి సత్యనారాయణ పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మామిడికుదురు బస్టాండ్ కూడలిలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ పతాకాన్ని మాదిగ మహిళా సమైఖ్య జిల్లా నాయకురాలు ఆకుమర్తి రత్నకుమారి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నేతలు నేదునూరి రాజేష్, మంద గాంధీ, కండెళ్ల వెంకటేశ్వరరావు, బొంతు సుధాకర్, మల్లవరపు దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

అంబాజీపేట: ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవంతో పాటు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ జన్మదిన వేడుకలను శుక్రవారం రాత్రి స్థానిక బస్ స్టేషన్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో కేకు కట్ చేసి అభిమానులకు పంచారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

శాకంబరిగా విజయ కనకదుర్గాదేవి

కొత్తపేట: స్థానిక దేవీ సెంటర్‌లో వేంచేసిన కనకదుర్గమ్మ శుక్రవారం శాకంబరిగా దర్శనమిచ్చారు. ఆషాఢమాసాన్ని పురస్కరించుకుని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వివిధ కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, డ్రైఫ్రూట్స్‌తో అలంకరించారు.